నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

అవిశ్వాసం నెగ్గింది

- కామారెడ్డి ఇంచార్జి మున్సిపల్ చైర్మన్‌గా గడ్డం ఇందుప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై శనివారం పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్‌పై పెట్టిన అవిశ్వాసంపై కౌన్సిలర్లతో అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు.



వివరాలు మెయిన్‌లో..

సీఎం, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మద్నూర్



మండలంలోని మేనూరు గ్రామంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి చిత్రపటాలకు లింగాయత్ సమాజ్ పెద్దలు యువకులు, పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా అశోక్ పటేల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో లింగాయతులకు ఎలాంటి పథకాలు ఏర్పాటు చేయలేదని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు లింగాయతులకు ఓసి సామాజిక వర్గం నుంచి బీసీడీ సామాజిక వర్గంలోకి తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ దాంట్లో ముఖ్యమైన పాత్ర సురేష్ షట్కార్ దేనని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావుకు లింగాయత్ సమాజం ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అశోక్ పటేల్, భీమ్రావు పటేల్, శివరాజ్ పటేల్, వినోద్ పటేల్, గంగారాం, శ్రీనివాస్‌గౌడ్, రైస్మాన్ మిరాజ్ మల్లు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ ఆదాయానికి గండి

- ఆరేండ్లుగా కిరాయి చెల్లించకుండానే.. జీపీ కాంప్లెక్స్‌లో కొనసాగుతున్న వ్యాపారాలు
- ఇంకా వసూలు కానీ వేలం డబ్బులు
- డబ్బులు చెల్లించకుండానే మడిగేలు అప్పగించిన వైనం
- కలెక్టర్ ఆదేశాలు భేఖాతర్

నవతెలంగాణ-భిక్కనూర్

సంతలు, బైబజార్ వేలంతో పాటు, మడిగెలు నిర్మించి అద్దెకు ఇవ్వడం గ్రామపంచాయతీకి ప్రధాన ఆదాయ వనరు. కానీ అధికారుల పట్టింపులేని తనంతో గ్రామపంచాయతీ లక్షలాది రూపాయల ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. జీపీ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణ సముదాయాలకు వేలం వేయగా వచ్చిన డబ్బుల్లో కొంత మేర ఇప్పటికీ వసూలు చేయకపోగా.. మడిగెలకు ఆరేండ్లుగా ఒక్కరూపాయి కిరాయి సైతం తీసుకోకపోవడం గమనార్హం. వేలం డబ్బులు చెల్లించకున్నా, కిరాయి ఇవ్వకున్నా.. కొన్ని దుకాణాల తాళాలు వ్యాపారులకు అందజేయడం అధికారుల పనితనానికి నిదర్శనం. ఇప్పటికైనా మేల్కొని వేలం డబ్బులతో పాటు కిరాయి వసూలు చేస్తారో మిన్నకుండిపోతారే వేచి చూడాలి.

భిక్కనూర్ పట్టణంలో 2017 సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలో 23 గదుల వ్యాపార సముదాయాలను నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మాణ దశలోనే 2018 సంవత్సరంలో బహిరంగ వేలం పాట నిర్వహించగా.. 23 మడిగెలకు ఒక కోటి 26 లక్షల 90 వేల రూపాయలు పలికింది. అందులో 12 గదులకు సంబంధించి 97 లక్షల 84 వేల రూపాయలు వసూల్ కాగా, మిగతా 11 గదుల 29 లక్షల 6 వేల రూపాయలు ఇప్పటికీ వసూలు కాలేవు.

గ్రామపంచాయతీ ప్రతి దుకాణానికి మంచినీటి సౌకర్యం, టాయిలెట్స్, మురికి కాల్వలు ఉండే విధంగా నిర్మాణాలు చేపట్టాలని, పూర్తి నిర్మాణాలు చేపట్టిన తర్వాత మిగతా డబ్బులు చెల్లిస్తామని వేలం పాట ద్వారా మడిగెలు దక్కించుకున్న వారు గతంలో వినతిపత్రం అందజేశారు. 2018 నుండి నేటి వరకు డ్రైనేజీ, మంచినీరు, టాయిలెట్స్ నిర్మించకపోవడంతో 11 మడిగెలను దక్కించుకున్న వారు ఇప్పటి వరకు డబ్బులు చెల్లించలేదు. 11 మందిలో ముగ్గురు వ్యక్తులు వేలంలో చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని మాకు ఆ దుకాణాలు వద్దని పంచాయతీకి తెలిపినట్లు తెలిసింది.

కిరాయి ఇంకా ఖరారు కాలే..

వేలం డబ్బులను అడ్వాన్స్ రూపంలో జమ చేసుకున్న పంచాయతీ.. దుకాణాల నిర్మాణం పూర్తయిన తర్వాత గదులకు ఇంకా కిరాయిన నిర్ణయించకపోవడం గమనార్హం. కిరాయిని నిర్ణయించి వసూలు చేయాలని పాలకవర్గం నిర్ణయం తీసుకున్న తర్వాత కొందరు వేలంలో దక్కించుకున్న వారు డ్రైనేజీ, టాయిలెట్స్, మంచినీటి సదుపాయాలు కల్పించిన తర్వాతనే కిరాయి చెల్లిస్తామని మౌలిక వసతులు కల్పించాలని పంచాయతీ పాలకవర్గంతో వాగ్వాదం దిగారు. ఈ విషయం కాస్త అప్పటి విప్ గంపగోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన కలెక్టర్‌కు తెలియజేసి దుకాణాలకు కిరాయి నిర్ణయించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డిపిఓ, డి ఎల్ పి ఓ, ఆర్డీవో దుకాణాలకు కిరాయి ధరను నిర్ణయించాలని ఆదేశించారు.

కలెక్టర్ ఆదేశాల ప్రకారం భిక్కనూర్ గ్రామపంచాయతీకి వచ్చి ఆర్ అండ్ బి అధికారులు మార్కెట్ విలువ గెజిట్, గదుల నిర్మాణాల ప్రకారం 3000 నుండి 6000 వరకు కిరాయి గ్రామపంచాయతీకి చెల్లించాలని నిర్ణయించారు. వేలంలో లక్షల రూపాయలు చెల్లించి దుకాణాలను తీసుకున్నామని ఇంత పెద్ద మొత్తంలో కిరాయి చెల్లించలేమని, జీపీ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన దుకాణకలు వెయ్యి రూపాయలు మాత్రమే ఉందని అంతే డబ్బులు తాము కూడా చెల్లిస్తామని అధికారులకు చెప్పి కొనుగోలు చేసిన వారు వెనుతిరిగి వెళ్ళిపోయారు.

2018 సంవత్సరం నుండి 2024 వరకు నేటికీ ఆ 23 దుకాణాలకు ఎలాంటి కిరాయి లేదు, వేలంలో పాట పాడిన వారు 11 మంది వ్యక్తులు డబ్బులు చెల్లించలేదు. కనీసం డబ్బులు చెల్లించిన వారి కైనా కిరాయిని నిర్ణయించి వసూలు చేయాల్సిన గ్రామపంచాయతీ అధికారులు వసూలు చేయలేదు. దీనికి తోడు డబ్బులు చెల్లించని వారికి దుకాణాల తాళాలు ఇవ్వద్దు కానీ చెల్లించని వారికి కూడా కొందరికి తాళాలు అప్పజెప్పి పంచాయతీ అధికారులు చేతులు విదిల్చారు.

ఇంటి పన్ను చెల్లించకుంటేనే ముక్కు పిండి వసూలు చేస్తున్న పంచాయతీ అధికారులు పంచాయతీ దుకాణాల నుండి ఎందుకు కిరాయి వసూలు చేస్తలేరని, వేలం డబ్బులు చెల్లించని వారి నుంచి ఇంకా ఎందుకు తీసుకోవడం లేదని, డబ్బులు చెల్లించకుండానే దుకాణాలు ఎందుకు అప్పగించారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 6 సంవత్సరాల నుండి దుకాణాలకు కిరాయి చెల్లించకుండా ఉంటున్న పంచాయతీ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది అంతులేని ప్రశ్న. పూర్తి డబ్బులు చెల్లించిన వారిలో కొందరు కిరాయి చెల్లిస్తామని పంచాయతీ అధికారులకు తెలియజేసినా తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గత ఆరు సంవత్సరాల కాలం నుండి కోటి రూపాయల వరకు గ్రామపంచాయతీ ఆదాయం కోల్పోయిన అధికారులు నిమ్మకు నిరతినట్టు వ్యవహరించడం, పంచాయతీ దుకాణాలను నిర్మించి గాలికి వదిలేయడం ఏంటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మూడు సంవత్సరాలు అగ్రిమెంట్ పూర్తయిన తర్వాత తిరిగి మరోసారి వేలం వేట పాట వేయాల్సి ఉంటుంది. ప్రస్తుత అధికారులు స్పందించి మరోసారి వేలంపాట వేస్తారా, వేలంలో దక్కించుకొని పూర్తి డబ్బులు చెల్లించని వారి పరిస్థితి ఏంటి.?, వేలంలో వచ్చిన డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేయకుండా దుర్వినియోగం చేయడంతో గతంలో వేలంపాటలు దక్కించుకున్న వారికి ఏ విధంగా డబ్బులు చెల్లిస్తారు..?, కిరాయి చెల్లించకుండా దుకాణాలను వాడుకుంటున్న వారికి దక్కించుకున్న నాటి నుండి నేటి వరకు కిరాయి వసూలు చేస్తారా..? వేచి చూడాల్సి ఉంది.

గతంలో జిల్లా కలెక్టర్ ఆదేశించిన దుకాణాలకు కిరాయి నిర్ణయించకపోవడం పై జిల్లా అధికారుల ఆదేశాలని బేఖాతరు చేయడం పై పట్టణ ప్రజలు పలు అనుమానాలు విమర్శలకు తావిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి 23 దుకాణాలకు కిరాయి నిర్ణయించాలని, అదే విధంగా వేలం డబ్బులు చెల్లించని వారి నుండి డబ్బులు వసూలు చేయాలని, లేకుంటే మళ్లీ వేలం పాట నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవాలి



గ్రామ పంచాయతీకి సంబంధించిన 23 దుకాణాలను వేలంపాట వేసి డబ్బులు చెల్లించని వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయకపోవడం, దుకాణాలకు కిరాయి నిర్ణయించకపోవడం వల్ల గ్రామపంచాయతీ ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అధికారులు స్పందించి గ్రామపంచాయతీ నష్టపోకుండా వెంటనే వేలం డబ్బులు వసూలు చేసి కిరాయి నిర్ణయించాలి. జీపి ఆదాయం పెరిగితే గ్రామ అభివృద్ధి, పంచాయతీ కార్మికులకు ఇబ్బందులు ఉండవు. వేలం డబ్బులు వసూలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలి.

సిఐటీయు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

దుకాణాలకు కిరాయి నిర్ణయించలే



మొత్తం డబ్బులు చెల్లించి దుకాణాన్ని వేలంలో దక్కించుకున్న దుకాణాలకు కిరాయి నిర్ణయించని కారణంగా ఇంతవరకు జీ పి కిరాయి చెల్లించలేదు. పంచాయతీ పాలకవర్గం రెండు వేల రూపాయలు చెల్లించాలని నిర్ణయిస్తే పాత జీపి దుకాణాలకు వెయ్యి రూపాయలు ఉందని అంతే చెల్లిస్తామని సదరు దుకాణాదారులు తెలిపారు. ఆ డబ్బులు సైతం ఇప్పటి వరకు చెల్లించలేదు. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు.

సంతోష్, భిక్కనూర్



అవిశ్వాసానికి అనుకూలంగా చేతులు పైకెత్తిన ఎంపీటీసీలు

డిచ్‌పల్లి ఎంపీపీపై నెగ్గిన ఆవిశ్వాసం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3.30గంటలకు నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ గద్దె శ్రీనివాస్ అలియాస్ భూమయ్యపై అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీపీపై ప్రవేశ పెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా 13 మంది ఎంపీటీసీలు చేతులు పైకెత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో రాజేంద్ర కుమార్ ప్రకటించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జనవరిలో డిచ్‌పల్లి ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం కోరుతూ దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. జనవరి 29న అవిశ్వాస సమావేశం నిర్వహించాలని ఎంపిటిసిలకు నోటీసులు ఇచ్చామన్నారు. ఎంపీపీ గద్దె శ్రీనివాస్ అలియాస్ భూమయ్య హైకోర్టును ఆశ్రయించడంతో అనాడు కోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేయడంతో జనవరి 30న ఎంపీపీపై అవిశ్వాస సమావేశాన్ని రద్దు చేసి కేవలం వైస్ ఎంపీపీపై మాత్రమే అవిశ్వాసం నిర్వహించినట్టు అయన తెలిపారు. మార్చి 13న హైకోర్టు స్టే ఎత్తివేసి ఏప్రిల్ 2లోపు అవిశ్వాస సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీంతో మార్చి 30న అవిశ్వాస సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగిన సమావేశంలో అవిశ్వాసానికి అనుకూలంగా మొత్తం 17 మందికి గానూ 13 మంది ఎంపీటీసీలు చేతులు పైకెత్తడంతో అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీవో తెలిపారు. ఈ అవిశ్వాస సమావేశం నివేదికను తాను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. జెడ్పీ సీఈవో ద్వారా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు నివేదిక పంపించి తిరిగి ఆదేశాలు వచ్చిన తర్వాత ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవులకు ఎన్నిక నిర్వహిస్తారని ఆర్డీవో తెలిపారు. సమావేశం సమయంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా డిచ్‌పల్లి సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి మహేష్, ఇందల్‌వాయి మనోజ్ కుమార్, జక్రాన్‌పల్లి ఎస్సైలు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కత్తెర పురుగుతో పంటకు నష్టం

- జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్



పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్

నవతెలంగాణ-ఆర్మూర్

సజ్జ పంటలో కత్తెర పురుగు ఆశించి విచ్చలవిడిగా పంటను నష్ట పరుస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. ఆలూరు మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అధికారులు శనివారం రోగ నిర్ధారణ సందర్శన క్షేత్రంలో భాగంగా సజ్జ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40.. 50 రోజుల జాతీయ దశలో ఉన్నట్లు, కత్తెర పురుగు పి దశలో ఉధృతిగా ఆశించటం గమనించినట్టు తెలిపారు. ఈ పురుగు గుడ్డు, లద్దె పురుగు, రెక్కల పురుగు వివిధ దశలు అని, వేడి వాతావరణంలో ఆ పురుగు జీవిత చక్రం ముగించుకొని విచ్చలవిడిగా పంటలను ఆశించి నష్టపరుస్తుందని తెలిపారు. రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మాట్లాడుతూ.. ఈ సస్యరక్షణ చర్యల్లో భాగంగా విత్తనం విత్తుకొనే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి సంద్రం నిలిప్రాల్, తయో మీదాక్షిన్ ఆర్ఎంఎల్ కిలో విత్తనానికి విత్తన శుద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, ఏఈఓ వసుధం, రాజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్

జీవన్‌రెడ్డి గెలుపు ఖాయం

- అరవింద్ చోటామోటా నాయకుడు
- బీఆర్ఎస్ మునిగిపోయే నావ
- ఆ పార్టీలో మిగిలేది తండ్రీ కొడుకులే
- బాజిరెడ్డి గోవర్ధన్ సారా, ముఠా నాయకుడు
- కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఘాటు వ్యాఖ్యలు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఎంపీగా జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. అరవింద్ చోటామోటా నాయకుడని ఘాటుగా విమర్శించారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావలాంటిదని, ఆ పార్టీలో మిగిలేది తండ్రీ కొడుకులేనని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సారా, ముఠా నాయకుడని తీవ్రంగా విమర్శించారు. శనివారం సాయంత్రం నగరంలోని లహరి ఇంటర్నేషనల్ హోటల్ వద్ద కాంగ్రెస్ నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. బిజెపి మతం పేరున, బీఆర్ఎస్ పార్టీ ప్రాంతం పేరున సమాజంలో అలజడులు సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న సమాజాన్ని చీల్చుతున్నారని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముందు వెనుక ఆలోచించకుండా లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని తెలిపారు. రూ.30 నుంచి 40 వేల కోట్లు కమీషన్లు దండుకున్నారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు ఎవరికీ ఏ రకంగా పనికిరాకుండా పోయిందని, అందుకే ప్రజలు కోపంగా ఉన్నారని స్పష్టం చేశారు. తండ్రీ కొడుకులను ఎప్పుడు జైల్లో పెడుతున్నారని కొందరు కార్యకర్తలు ఫోన్లు చేసి మరీ అడుగుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సారా, ముఠా నాయకుడని అన్నారు. అటువంటి నాయకుడికి ఓటు వేసి ప్రసక్తే లేదని ప్రజలు తేల్చి చెప్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మిగలదన్నారు. గత ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసినా.. డబ్బులు మాత్రం విడుదల చేయలేదని, ప్రస్తుతం ఆ పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఆ నిధులు విడుదల చేస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. అలాగే మోడీపైన గ్రాఫ్ తగ్గిందని రాబోయే ఎలక్షన్లలో బిజెపి ప్రభుత్వం పతనం ఖాయమన్నారు. జాతీయస్థాయిలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని స్పష్టం చేశారు. కులమతాలతో సమాజంలో చిచ్చుపెడుతూ రాజకీయం చేస్తోందన్నారు. ఎంపీ అరవింద్ చిల్లర మల్లర నాయకుడని విమర్శించారు. పసుపు బోర్డు అంటూ ఊరించి పసుపు బోర్డును కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచాడని, దేవుళ్ళ పేరు మీద ఓట్లు అడుగుతున్నాడని విమర్శించారు. అభివృద్ధి చేసే సోయి లేదని, సొంత వ్యాపారాలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నాడని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని ప్రజలు గెలిపించాలని అన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉండే వ్యక్తి అని ఆయన ఓటు వేసి గెలిపంచాలని కోరారు. సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ముత్యాల సునీల్‌రెడ్డి, అనిల్, కేశ వేణు, బాడ్సి శేఖర్ గౌడ్, ఆకుల సుజాత, ఆకుల లలిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రలోభాలను నిలువరించేందుకు గట్టి నిఘా

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ఎన్నికల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, ఎలాంటి ప్రలోభాలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సంబంధిత అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తూ అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ నేతృత్వంలో జరిగిన జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికలలో వ్యయ నియంత్రణ ప్రధాన అంశమని, ప్రతి ఖర్చును లెక్కించవలసి ఉంటుందని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే డబ్బు, మద్యం, కానుకలు, మత్తు పదార్థాలు తదితర వాటిపై గట్టి నిఘా ఉంచాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే కేసులు నమోదు చేసి, ప్రలోభాల కోసం వినియోగించే నగదు, వస్తువులు, మద్యం నిల్వలు తదితర వాటిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఇందుకు నియమించిన ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో వీవింగ్ బృందాలు, సెక్టోరల్ అధికారులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ఆబ్కారీ, రవాణా, వాణిజ్య పన్నులు తదితర శాఖల సిబ్బందితో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, 10 లక్షలు పైగా డబ్బు పట్టుపబడిన సందర్భంలో ఆదాయ శాఖ అధికారులకు సమాచారమందించాలన్నారు. గిఫ్ట్ వస్తువుల రవాణాపై వాణిజ్య పన్నుల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. తనిఖీలకు సంబంధించిన వివరాలను నిర్ణీత నమూనాలో రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని హితవు పలికారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు వాటిని పరిశీలించేందుకు అవకాశం ఉన్నందున రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సూచించారు. అనుమానాస్పద ఆన్‌లైన్ బ్యాంకు లావాదేవీలపై రోజు వారీగా నివేదిక అందించాలని, ఎక్కువ మొత్తంలో నగదు బదిలీ జరిగే ఖాతాలను గుర్తించి వివరాలు సమర్పించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావును ఆదేశించారు. అక్రమ మద్యం నిల్వలు, మద్యం రవాణాపై దాడులు నిర్వహించాలని ఆబ్కారీ అధికారులకు సూచించారు. వైన్ షాప్ లలో సి.సి కెమెరాలు పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, గతేడాది మార్చ్, ఏప్రిల్, మే నెలల్లో జరిగిన మద్యం అమ్మకాల వివరాలను ఏ.ఆర్.ఓలకు అందించాలని, దీనివల్ల ప్రస్తుతం మద్యం అమ్మకాలలో ప్రలోభాల పర్వాన్ని గుర్తించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులలో కార్గో సేవల ద్వారా, రైల్వే ద్వారా ఏవైనా వస్తువులను ఎన్నికలలో ప్రలోభాల కోసం పంపిస్తున్నారనే అనుమానం కలిగితే, వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆర్టీసీ, రైల్వే అధికారులకు సూచించారు. ముఖ్యంగా చీరలు, హ్యాండ్ బ్యాగులు, టోపీలు, టీ-షర్టులు వంటి వాటిని పెద్ద మొత్తంలో కార్గో సేవలు వంటి వాటి ద్వారా దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన నిఘా ఉంచాలన్నారు. సీ.పీ కల్మేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి విస్తృత తనిఖీలు చేస్తూ పలుచోట్ల నగదుతో పాటు మద్యాన్ని పట్టుకున్నామని అన్నారు. గత శాసన సభ ఎన్నికల తరహాలోనే ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలలోనూ ఆయా శాఖల అధికారులు చక్కటి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తూ అక్రమ నగదు, మద్యం, కానుకల పంపిణీ వంటి ప్రలోభాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంపీపీపై వీగిపోయిన అవిశ్వాసం

నవతెలంగాణ-మాక్లూర్



ఎంపీపీని సన్మానించిన పలువురు

మండలంలోని ఎంపిపి మస్త ప్రభాకర్ (బిఆర్ఎస్)పై ఎంపిటిసి గోవురి ఒడ్డెన్న (కాంగ్రెస్) అవిశ్వాసం తీర్మానం వేశారు. దానిపై శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్డీవో కే. రాజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య అవిశ్వాసం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయం 10.30 గంటలకు ఎంపిపిపై, 11.30 గంటలకు వైస్ ఎంపిపిపై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టగా.. మండలంలో మొత్తం 14 మంది ఎంపిటిసిలు ఉండగా అందులో 2/3 వంతు కోరం (9) మంది ఉంటే అవిశ్వాసం నెగ్గుతుంది. కానీ 8 మంది ఎంపిటిసిలు మాత్రమే హాజరయ్యారు. సమయం గడువడంతో అవిశ్వాసం నెగ్గింది. మస్తా ప్రభాకర్ ఎంపిపిగా నిలబడ్డారు. 11.30 గంటలకు వైస్ ఎంపిపి సుక్కి సూజాతపై వేసిన అవిశ్వాసం నెగ్గింది. ఆర్డీవో రజేంద్రకుమార్ పత్రిక ముఖంగా మాట్లాడుతూ.. ఎంపిపికి కోరం సరిపోనందున, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు ఎవ్వరూ హజరు కానందున అవిశ్వాసం నెగ్గినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మస్త ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా అణగదొక్కాలని చూస్తున్నారని, కానీ న్యాయమే గెలిచిందని తెలిపారు. తనపై కుట్రలు, కుతంత్రాలు చేయాలని చూసినా అవిశ్వాసం వీగిపోయిందన్నారు. మండల ప్రజలను ఎల్లప్పుడూ మరచిపోనని, పదవీ ఉన్న, లేకపోయినా ప్రజా సేవ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి, సిఐ సతీష్, ఎస్సై సుధీర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్యాయం గెలిచింది..

అన్యాయం, అక్రమాలే గెలిచాయని ఎంపిటిసి గోవూరి ఒడ్డెన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి పైన అవిశ్వాసం వీగడంతో ఒడ్డెన్న వర్గీయులు సమావేశం నిర్వహించగా.. ఆయన మాట్లాడుతూ తనకు పార్టీలకు అతీతంగా సహకరించిన ఎంపిటిసిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్యాయమే గెలిచిందని, డబ్బులు ఇచ్చి ఎంపిటిసిలు కొనుగోలు చేశారని అన్నారు. అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా అవిశ్వాసం వేశామన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని భూములు కబ్జాలు చేయడం, జూదలు ఆడించడం, నాసిరకం పనులు చేశారని తెలిపారు. వీటిని అడ్డుకోవడానికే అవిశ్వాసం వేశామన్నారు. సుమారు 15 ఎకరాల భూమి కబ్జా చేశారని ఆరోపించారు. వీటి అన్నింటినీ బయటకు తీస్తామని ఇది ఆరంభం మాత్రమేనని తెలిపారు. అనంతరం మాక్లూర్ ఎంపిటిసి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ మండలంలో జరిగిన అవినీతిని పెకిలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు పురుషోత్తం రావు, లలిత, పెద్దలు, సత్యనారాయణ, లక్ష్మి, గంగామని పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ధర్పల్లి
మండలంలోని హొన్నాజిపేట్ గ్రామములో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే అమ్మకాలు జరపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బాలక్రిష్ణ, ఐకేపి ఏపీఎం సునీత, మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా కొనసాగుతున్న వరి కోతలు


వరి కోతలు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్
మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. వరి కోతలు ప్రారంభం కావడంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేస్తే రైతులకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. రైతులు పండించిన పంట ఆరబెట్టుకోవడానికి స్థలం లేక నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం రైతులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

ఏప్రిల్ 2న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

- సంఘం రాష్ట్ర సలహాదారుడు పెద్ది వెంకట్రాములు


మాట్లాడుతున్న రాష్ట్ర సంఘం సలహాదారుడు పెద్ది వెంకట్రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్
ఏప్రిల్ 2, 2024న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా అన్ని మండల, గ్రామాల్లో వర్ధంతి రోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలు, వీరోచిత పోరాట యోధుడుగా తన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించాలని సంఘం రాష్ట్ర సలహాదారుడు పెద్ది వెంకట్రాములు, సంఘం జిల్లా నాయకులు కోయేడి నర్సింలుగౌడ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ.. గౌడ, గీత కార్మికులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, ప్రభుత్వం వారి వర్ధంతి, జయంతులను అధికారికంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో సాయగౌడ్, శ్రీరామ్‌గౌడ్, కోయేడి కిషన్ గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సహకార సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు


కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో ఇందల్‌వాయి సహకార సొసైటీ చైర్మన్ చింతల్‌పల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ మోచ్చ గోపాల్, డైరెక్టర్లు కల్వరాల మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ముత్తన్న, తలారి రన్వీర్, పేట్టల ప్రవీణ్, గొల్ల శ్రీనివాస్, ఇట్టేడి బాల్‌రెడ్డితో పాటు తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామం, సహకార సొసైటీ అభివృద్ధికి పాటు పడతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చైర్మెన్ చింతల్‌పల్లి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం నడుచుకుంటుందని దానికి తోడు ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుండటంతో తామంతా ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మోత్కురి నవీన్‌గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ మారుతి, డైరెక్టర్స్ భదవత్ సుధాకర్, గడ్డం గంగారెడ్డి, నిఖిల్ రెడ్డి, జోగు సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



ధర్నా చేపడుతున్న నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-బోధన్
గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికుల, ఉద్యోగుల పెండింగ్ జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ శనివారం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) ఆధ్వర్యంలో సాలూర గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. గతంలో చేసిన సమ్మె కాలపు వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్లు ప్రతి నెల ఒకటో తారీఖున గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులకు జీతాలను చెల్లించాలన్నారు. లేనియెడల భవిష్యత్తులో తీవ్రమైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల మొదటి తారీఖున వేతనాలను చెల్లించకపోవడంతో అనేక ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున చెల్లిస్తున్న మాదిరిగానే గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో సమ్మె చేసిన కాలపు వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాల కోసం గ్రామ కార్యదర్శులను అధికారులను అడిగితే గ్రామపంచాయతీలలో డబ్బులు లేవని కొందరు కొత్తగా స్పెషల్ ఆఫీసర్ సంతకాలు కాలేదని కొందరు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని మరికొందరు ఇలా అనేక రకాల సాకులతో కార్మికుల కడుపులను కాల్చడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రతి నెలనెలా జీతాలు వచ్చే విధంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధిని, బడ్జెట్‌ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వి.శంకర్, కే. గంగాధర్, బి. సతీష్, ఎస్. రాములు, రాహుల్, సాయిలు, శంకర్, లక్ష్మీబాయి, సక్కుబాయి, సావిత్రి, గంగవ్వ, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు..

- ఆ ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్
ప్రభుత్వ నిబంధనలను లెక్కచేయకుండా అడ్మిషన్లు ప్రారంభించిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరం ముగియకముందే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లను ప్రారంభించిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో గల ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అయా కళాశాలలో అడ్మిషన్ చేసుకోవాలని పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేసుకుంటున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి పట్టించుకోకపోవడం విడ్డూరం అని అన్నారు. అదే విధంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్స్ చేసుకోవడం కోసం బ్రౌచర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలు యథేచ్ఛగా నిజామాబాద్ నగరంలో ప్రచారం కోసం వాడుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారి నుండి చర్యలు మాత్రం శూన్యం అని అన్నారు. అలాగే ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో, వాస్తవాలకు ఏమాత్రం పొంతనలేని వాగ్దానాలతో పిఆర్వోలను ఇంటింటికి పంపిస్తూ, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మేల్కొని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభించిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు హెచ్ గణేష్ నగర నాయకులు వేణు, రాహుల్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సజ్జపంటలో కత్తెర పురుగు

- నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
- కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయ్

నవతెలంగాణ-బాల్కొండ
మండల పరిధిలో కత్తెర పురుగు సోకిన సజ్జ పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సజ్జ పంటలో కత్తెర పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లు గమనించామని వేడి వాతావరణంలో కత్తెర పురుగు జీవిత చక్రం తొందరగా ముగించుకొని పంటను విచ్చలవిడిగా ఆశించి తీవ్రంగా నష్టపరుస్తుందని తెలిపారు. కావున సజ్జలో ప్రస్తుతం సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. విత్తనం విత్తుకునే ముందు విత్తన శుద్ధి సయాల్ట్రీన్ ఫ్లస్ తయోమితాక్షమ్ 0.6 మిల్లీలీటర్ కిలో విత్తనానికి చేసుకోవాలని అలాగే ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలను పంటకు ఒక ఫీట్ ఎత్తున అమర్చుకోవాలని తెలిపారు. బాగా ఎదిగిన లార్వాలు పంటలో గమనించినట్లయితే విషపు ఎర ఉండలుగా చేసుకొని సాయంత్రం వేళల్లో మొక్క సుడులలో వేసుకోవాలని, విషపు ఎర తయారు చేసుకోవడానికి 10 కిలోల తౌడు, 2కిలోల బెల్లం, తయోమితాక్సమ్ లేదా క్లోరోఫైరీఫాస్ ఉపయోగించుకోవాలని అన్నారు. రసాయనక నివారణ చర్యల్లో భాగంగా క్లోరాంత్రనీలిప్రోల్ 0.4 ఎంఎల్ లేదా స్పైనొటోరం 0.5 ఎం.ఎల్ లేదా థయోమెతక్సిమ్ లాండా సాహలోత్రిన్ 0.25 ఎంఎల్ లీటరు నీటికి ఏదేని ఒకదానిని రెండు వందల లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. భీంగల్ వ్యవసాయ ఏడీఏ మల్లయ్య, మండల వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.


పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఏప్రిల్ 2న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏప్రిల్ 02న నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నట్టు నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఈ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు లక్ష రూపాయలు, లక్ష రూపాయలకు పైబడిన సైబర్ నేరాలకు గురైనా కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుందని, అలాగే తక్షణమే బాధితులకు న్యాయం చేయడానికి ఎప్పటికప్పుడు సిబ్బందిని అలర్ట్ చేయనున్నట్టు తెలిపారు. కావున ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, నిజామాబాద్, పోలీస్ కమిషనర్ ఆఫీసులో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దు

- కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
రైతులు తాము పండించిన వరి, ఇతర ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దని కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని నర్సాపూర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడం మూలంగా వాహన ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. గతంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం మూలంగా వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయన్నారు. రైతులు పండించిన తమ ధాన్యాన్ని కళ్లాల్లోనే ఆరబోసుకోవాలని, రోడ్లపై ఆరబోసి ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వొద్దన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తే తగుచర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. యువత చెడు వ్యసనాలకు గురై తమ జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు. వాహనాలను అజాగ్రత్తగా నడిపి ప్రమాదాలకు గురై కన్నవారికి కడుపు కోతను తీసుకురావద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను డ్రైవింగ్ లైసెన్స్‌ను దగ్గర ఉంచుకోవాలని అన్నారు.

రైతుల కష్టాలు ఇప్పుడు కనిపిస్తున్నాయా..?

నవతెలంగాణ-భీంగల్
బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది ఏళ్లలో కానరాని కష్టాలు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో స్వామి మాట్లాడుతూ.. శుక్రవారం బాల్కొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి భీంగల్ పట్టణంలో రైతుల మద్దతు లేని ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల ప్రభుత్వంలో, ఐదేళ్ల మంత్రిగా ఉన్న ప్రశాంత్‌రెడ్డి ఆనాడు రైతులు వడగండ్ల వానలతో పంటలను నష్టపోతూ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటుంటే కనీసం బాధితుల ఇంటికి వెళ్లి పలకరించి ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం అందించని ఆనాటి మంత్రి ఈరోజు రైతుల మీద కపట ప్రేమను నటిస్తూ మాట్లాడితే నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలన్నింటినీ తప్పకుండా నెరవేరుస్తుందని ఇప్పటికే నాలుగు గ్యారంటీలను 90 రోజుల్లో అమలు చేసిందని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల మిగతా హామీలను ప్రకటించలేకపోయినా, పార్లమెంట్ ఎన్నికల తర్వాత తప్పకుండా రైతు రుణమాఫీ, రైతులకు 500 రూపాయల బోనస్, ఖరీఫ్ సీజన్లో తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. రైతుల పక్షాన పోరాడుతామని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే వర్షాకాలంలో కురిసిన వర్షాలకు బాల్కొండ నియోజకవర్గంలో ప్రణాళిక లేకుండా నిర్మించిన నాసిరకం చెక్ డ్యాములు తెగిపోయి పంట పొలాలు ధ్వంసం అయినా ఇంతవరకు ఏ ఒక్క రైతుకూ రూపాయి నష్టపరిహారం ఇప్పిచ్చిన దాఖలాలు లేవన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు అధికారం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న కొద్ది మంది కార్యకర్తలు ఎక్కడ చేజారిపోతారనే భయంతో తను ఆత్మస్థైర్యం కోల్పోయి, వారిలో ధైర్యాన్ని నింపడానికి, చేసిన ఒక విఫలయత్నమని తెలిపారు. రానున్న ఎంపీ ఎలక్షన్లలో రాజకీయ లబ్ధి పొందేందుకే ధర్నా నాటకమని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెజె నరసయ్య, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అనంతరావు, యువజన కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర, వాక మహేష్, సాయిబాబా, సురేష్, రహిమాన్, సీనియర్ నాయకులు బలరాం, గోపాల్, అంబాజీ, రవి, అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధ్యక్షులు బోదిరే స్వామి

సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

- భీంగల్ ఏడీఏ మల్లయ్య


పంటను పరిశీలిస్తున్న ఏడీఏ

నవతెలంగాణ-ముప్కాల్
పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని భీంగల్ ఏడీఏ మల్లయ్య అన్నారు. శనివారం ముప్కాల్ మండలంలోని రెంజర్ల గ్రామంలో కత్తెర పురుగు, మొగి పురుగు సోకిన సజ్జ పంటలను భీంగల్ ఏడీఏ మల్లయ్య స్థానిక మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం సజ్జ పంటలో పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున నివారించుకోడానికి రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటించాలన్నారు. కత్తెర పురుగు జీవిత చక్రాన్ని వేగంగా 30 నుంచి 35 రోజుల్లో పూర్తి చేసుకోవడమే కాకుండా అధిక సంఖ్యలో పదిహేను వందల నుంచి రెండు వేల మేర గుడ్లు పెట్టడం వలను పంట పైన నష్టం అధికంగా జరుగుతుందని రైతులకు ఈ సందర్భంగా సూచించారు. అందుకు పురుగు నివారణకు సరైన సమయంలో సరియగు మందులను వాడాలని అన్నారు. రెక్కల పురుగులను సైతం నిర్మూలించడానికి ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పారుచుకోవాలని గుర్తుచేశారు. అదేవిధంగా పురుగు కోశస్థ దశ నెలలో ఉండి పంట లభ్యం అవగానే బయటకు వచ్చి నష్టం చేకూరుస్తుందన్నారు. కావున పంట కోసిన తర్వాత దుక్కులు చేపట్టినట్లయితే పురుగు ఉధృతిని తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవో నిషికాంత్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు..

యూనివర్సిటీ పరిధిలో కాన్వకేషన్ ఫీజును పెంచడం దుర్మార్గం

- టీయూ పి.డి.ఎస్.యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి
తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో కాన్వకేషన్ ఫీజు 700 నుంచి ఏకంగా 3500 పెంచడం దుర్మార్గమని, యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించకుండా విద్యార్థుల నుంచి సర్టిఫికెట్స్‌ల రూపంలో వసూలు చేయడం సిగ్గుచేటని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కార్యదర్శి జయంతి అన్నారు. శనివారం పి.డి.ఎస్.యూ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో అడ్మిన్ బిల్డింగ్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీ వీసీ ఇష్టం వచ్చినట్లు సర్టిఫికెట్స్ ఫీజులు పెంచడం సరైంది కాదని, దీనివలన పేద మధ్యతరగతి విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని, యూనివర్సిటీ పరిధిలో చదువుతున్న వేలమంది విద్యార్థులపై అదనపు భారం పడిందని, యూనివర్సిటీలకు బడ్జెట్లు కేటాయించకుండా సర్టిఫికెట్స్ రూపంలో విద్యార్థుల నుంచి వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఫీజులను తగ్గించాలని లేనిచో పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీయూ పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, అక్షయ్, ఆకాష్, హన్మండ్లు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఫీజు తగ్గించాలని ప్రిన్సిపాల్‌కు వినతి..

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పెంచిన కాన్వొకేషన్ ఫీజును వెంటనే తగ్గించాలని కోరుతూ శనివారం గిరిజన శక్తి వర్సిటీ అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఆరతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.700 ఉన్న ఫీజును రూ.3500 కు పెంచడంతో విద్యార్థుల పై పెను భారం అవుతుందని వివరించారు. వెంటనే ఫీజును తగ్గించాలని విన్నవించారు. కార్యక్రమంలో విద్యార్థులు లక్ష్మణ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్గ రథం ఏర్పాటు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని నీలా గ్రామంలో దేవాలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వర్గ రథం తయారు చేయించినట్టు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సుమారు రెండున్నర లక్షల రూపాయల వ్యయంతో స్వర్గ రథాన్ని తయారు చేయించినట్టు వివరించారు.


ఏర్పాటు చేసిన స్వర్గరథం

కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం


ఇద్దరికి ఘన సన్మానం

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని కంబాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జాంబిగే హన్మాండ్లు, పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి సూచనల మేరకు పార్టీ అధిష్టానం జాంబిగే హన్మాండ్లుకు రెండోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని కట్టబెట్టడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు పటేల్, పెద్దలు వీర్ సంగప్ప దేశాయ్, గుండె రావుపటేల్, కమిటీ సభ్యులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఏడుగురిపై కేసు నమోదు

- **నవతెలంగాణ కథనంతో స్పందించిన పోలీసులు**

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బహిరంగ ప్రదేశాలలో, అనుమతి లేని ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న ఏడుగురు వ్యక్తులపై భిక్కనూర్ ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. వెంచర్లు.. మందు బాబులకు అడ్డాలు" అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన పోలీసులు బహిరంగ ప్రదేశాలను పరిశీలించి మద్యం సేవిస్తున్న వారిపై కేసు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ : పదవ తరగతి పరీక్షలు శనివారం ముగిశాయి. ఈనెల 18న ప్రారంభమైన పరీక్షలు 30 వరకు కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా 22,274 మంది విద్యార్థులకు, జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలలో 7 రోజులు పరీక్ష సమయానికి ఎవరూ ఆలస్యం కాకుండా పలువురు విద్యార్థులు మాత్రమే పరీక్షకు గైరహాజరయ్యారు.

39 మంది గైర్హాజరు..

జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. జిల్లా మొత్తం 141 పరీక్ష కేంద్రాలలో 21,908 మంది విద్యార్థులకు 21,869 మంది విద్యార్థులు పరిక్షకు హాజరు కాగా 39 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డీఈవో దుర్గాప్రసాద్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు డీఈవో 06 పరీక్ష కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ 43 పరీక్ష కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ఏ ఒక్కరు పరీక్ష కేంద్రానికి ఆలస్యంగా హాజరు కాలేదని, ప్రతి పరీక్ష కేంద్రంలో సెట్టింగ్ స్కాడ్స్ 141 మంది విధులు నిర్వహించారని అన్నారు.

ధర్పల్లి : మండలంలో 10వ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

చివరి పరీక్ష వరకు 100 శాతం హాజరైన విద్యార్థులు..

బాల్కొండ : బాల్కొండ మండల పరిధిలో ప్రారంభం నుంచి చివరి వరకు ఎలాంటి ఆటుపోట్లకు తావులేకుండా అధికారులు పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. మండల పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాలలో వందశాతం విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 209 విద్యార్థులు, ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 210, కిసాన్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 69 మంది విద్యార్థులకు గాను వందశాతం హాజరయ్యారని అన్నారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బాల్కొండ ఎస్సై కే గోపి పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో కష్టపడి బాగా చదివి రాశామని, పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో 10 జీపీఏ సాధిస్తామని కొంతమంది విద్యార్థులు ఆశాభావం వ్యక్తంచేశారు.

రామారెడ్డి: పదవ తరగతి పరీక్షలు శనివారం సాంఘిక శాస్త్రం పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయి. ఉప్పల్‌వాయి సెంటర్ 153 మంది విద్యార్థులకు గాను, 153 మంది, రెడ్డిపేటలో 165 మందికి, 165 మంది, రామారెడ్డిలో 185 మందికి, 184 మంది విద్యార్థులు హాజరై, ఒక్కరు గైహాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి యోసేఫ్ తెలిపారు.


బాల్కొండ : పరీక్ష రాసిన అనంతరం విక్టరీ సింబల్ చూపుతున్న విద్యార్థినీలు


ధర్పల్లి : పరీక్షలు పూర్తవడంతో విద్యార్థుల్లో ఉత్సాహం


పరీక్షా అనంతరం విద్యార్థినీలు


నిజామాబాద్ సిటీ : పరుపు చుట్టుకుని ఇంటికి పయనం..


నిజామాబాద్ సిటీ : నాన్నతో బైక్‌పై ఇంటికి..


చిరునవ్వుతో బయటకు వస్తున్న విద్యార్థినీలు

ప్రతి మంగళవారం వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొనాలి

- **యజమాన్య పద్ధతులు, సలహాలు, సూచనలు పొందాలి**
- **జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి**


పురుగులమందు దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి

నవతెలంగాణ-మద్నూర్

ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులు పాల్గొని పంట యజమాన్య పద్ధతులు, సలహాలు, సూచనలు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి రైతులను కోరారు. శనివారం జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉమ్మడి మండలాల్లో పర్యటించారు. సొసైటీలతో పాటు పలు ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ముఖ్యంగా వచ్చే వానాకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎరువులను ఈపాస్ మెషిన్ ద్వారానే రైతులకు అమ్మాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫరెన్స్‌ను పరిశీలించారు. వ్యవసాయ అధికారి వెంట ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓ అనిల్, గాజనన్, సోసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

జొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- **సింగిల్ విండో మహాజన సభలో రైతుల డిమాండ్**

నవతెలంగాణ-పిట్లం

రైతులు పండించిన జొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సింగిల్ విండో మహాజన సభలో రైతులు డిమాండ్ చేశారు. ఒక ఎకరాకు 20 క్వింటాళ్ల జొన్నల చొప్పున కొనుగోలు నిర్వహించాలని రైతులు తెలిపారు. శనివారం మండలంలోని చిల్లర్గి సింగిల్ విండో మహాజన సభను రాంపూర్ (హెడ్ క్వార్టర్) నందు చైర్మన్ ఒంటరి శపథంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఈ యేడు అధిక సంఖ్యలో జొన్న పంట పండించినందున మద్దతు ధర కల్పించి కొనుగోలు చేపట్టాలని రైతులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. రైతుల రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చెల్లించాలని కోరారు. బండాపల్లి సొసైటీ రోడ్డు పక్కన గల ఆవరణలోని గుంతలలో మొరం పోయాలని రైతులు కోరారు. సన్న రకం ఏ గ్రేడ్ ధాన్యాన్ని కొనుగోలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పుట్టి రాములు, పాలకవర్గ సభ్యులు మిరియాల గంగారాం, మిద్దింటి సాయిలు, డాకూరి వెంకట్‌రెడ్డి, బక్క సత్యవ్వ గుడిపల్లి వెంకట్ రామ్‌రెడ్డి, గొల్ల సంగయ్య, లంబాడి శ్రీరామ్, సంఘ సీఈవో సంతోష్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాల్యమిత్రుని కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

చిన్ననాటి మిత్రుడు, ఆడి పాడి, 1993-94 ఏడవ తరగతి చదువుకున్న మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన బెస్త లావణ్య బలరాం, కూతురు మౌనిక వివాహానికి రూ.55,000 ఆర్థిక సహాయాన్ని తోటి మిత్రులు అందజేశారు. ఈ సందర్భంగా వారికి లావణ్య బలరాం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోతుల భాస్కర్ రెడ్డి, గంగాధర్, నరసింహులు తదితరులు ఉన్నారు.

బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీని మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, యూత్ అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నియమించారు. ఇందులో భాగంగా అధ్యక్షులు కే సాయిలు, ఉపాధ్యక్షులు పి.నర్సింలు, యూత్ అధ్యక్షులు ఎస్.సాయిలు, ఉపాధ్యక్షులు కుమార్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మదర్ బాయ్, జగదీష్, రవి గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

- **డీపీవో శ్రీనివాసరావు**

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఉంటుందని కామారెడ్డి డిపివో శ్రీనివాసరావు అన్నారు. నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఎంపీవో శ్రీనివాస్ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా విరమణ మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామారెడ్డి డీ పీ వో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది ఖచ్చితమైన తన జీవితంలో నిలిచిపోయే ఘట్టమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి ఉద్యోగంలో ఉన్నంతకాలం తమ విధులకు న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట్ ఎంపీవోగా గత ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఎంపీవో శ్రీనివాస్ మండలంలో తనదైన ముద్ర వేసుకున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రారంభించే ప్రతి కార్యక్రమానికి తాను ముందుండి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసేవారు అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో మండల కేంద్రంలో ఉంటూనే ప్రజలకు తనదైన శైలిలో సేవలందించిన ఘనత ఎంపీ శ్రీనివాస్‌ది అన్నారు. ప్రతిరోజు విధులకు హాజరవుతూనే గ్రామాలలో పర్యటిస్తూ మండల అభివృద్ధికి ఎంపీవో శ్రీనివాస్ ఎంతో కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎల్‌పివో సురేందర్, ఎంపీడీవో పర్బన్నతో పాటు ఆయా మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామపంచాయతీలను మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ శనివారం పల్లెప్రగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని మహమ్మదాబాద్, బస్వపూర్ గ్రామాల్లో నర్సరీ, క్రీడప్రాంగణం, పిపివి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నర్సరీలలో మొక్కల పెంపకం వాటిని సంరక్షణ కోసం నిత్యం నీటిని అందించాలని అన్నారు. క్రీడా ప్రాంగాణాలను పరిశుభ్రంగా ఉంచితే ఆటలు ఆడుకునేందుకు వీలుగా ఉంచాలని కార్యదర్శులు బస్వాపూర్ భరద్వాజ్, మహమ్మదాబాద్ జీవన్ ఆదేశించారు. పెండిగ్ ఇంటి పన్నులను వసూళ్ల చేసి గ్రామాభివృద్ధిలో ప్రజలను మమేకం చేయాలని సూచించారు. సమయపాలన పాటించి గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని లేని ఎడల శాఖపరమైన చర్యలుంటాయని ఎంపిడివో శ్రీనివాస్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు గాదె చిన్నన్న, ఉపాధ్యక్షులుగా గైని గంగాధర్, కార్యదర్శిగా ఒడ్డె గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కె.హరీష్‌రావు, సోషల్ మీడియా కట్యాడ కమలాకర్‌రావు, సలహాదారుడిగా కట్యాడ శ్యామ్‌రావు, బిసి సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గైని మొగులయ్య, కోశాధికారి కట్యాడ ప్రభాకర్‌రావును ఎన్నుకున్నారు.

అంధకారంలో బీబీపేట గ్రామం

నవతెలంగాణ-దోమకొండ

బీబీపేట్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం నుండి ఉన్న ఐమాక్స్ లైట్లు గత కొన్ని రోజులుగా వెలగకపోవడంతో బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో చీకటి అంధకారం నెలకొంది. ప్రజలు, వాహనదారులు అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్‌ల పదవి కాలం ముగిసి, ప్రత్యేక అధికారుల పాలనలో అధికారులకు సమస్యను చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు, నాయకులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులు తక్షణమే ఐమాక్స్ లైట్లు మరమ్మతులు ఏర్పాటు చేసి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వెలుగు నింపాలని గ్రామస్థులు, ప్రజలు కోరుతున్నారు.

ఉపాధిలో పని భారం

- **526 పంచాయతీలకు 319 క్షేత్ర సహాయకులు**
- **ఒక్కొక్కరికి నాలుగు చోట్ల విధులు**
- **నియామకాలు కరువు**

నవతెలంగాణ-లింగంపేట

ఉపాధి హామీలో పని చేస్తున్నటువంటి క్షేత్ర సహాయకులు గ్రామ పంచాయతీల వారీగా లేకపోవడంతో ఒక్కొక్క క్షేత్ర సహాయకునికి మూడు నుంచి ఐదు గ్రామపంచాయతీలు అప్పగించడంతో క్షేత్ర సహాయకులపై పని భారం పెరిగింది. వలసలు నివారించేందుకు అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఉపాధి కల్పించాలని ప్రవేశపెట్టింది. పథకం బాగున్నప్పటికిని ఎంతోమంది కుటుంబాలకు వేలాది కూలీలకు ఉపాధి కల్పిస్తూ ముందుకు కొనసాగుతుంది. ఇప్పటివరకు కొత్తగా నియామకాలు చేపట్టకపోవడంతో పాతవారితో ఉపాధి పథకం కొనసాగించడం వలన ఉన్న క్షేత్ర సహాయకులకు పని భారం ఎక్కువై అదన బాధ్యతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక వైపు కూలీల సంఖ్య పెంచాలని చెబుతున్న అధికారులు.. క్షేత్రసహాయకుల నియామకాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 526 గ్రామపంచాయతీలో గాను 319 మంది క్షేత్ర సహాయకులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. 207 మంది క్షేత్ర సహాయకులు అవసరం ఉన్నా ఒక్కొక్కరికి మూడు నుంచి ఐదు గ్రామపంచాయతీలు బాధ్యతలు అప్పగించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నియమకాలు చేపట్టకపోవడంతో పాత పంచాయతీల వారీగా క్షేత్ర సహాయకులు పనిచేస్తున్నారు.


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఒక్కొక్కరి మూడు నాలుగు చోట్ల విధులు..

లింగంపేట్ మండలంలో 41 గ్రామపంచాయతీ గాను కేవలం 15 మంది క్షేత్ర సహాయకులు పనిచేస్తున్నారు. ఒక్కొక్కరికి మూడు నుంచి ఐదు గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు. ఎల్లారెడ్డి 31 గ్రామపంచాయతీలు 16 మంది, తాడ్వాయి 18 గ్రామపంచాయతీలు 12 మంది, నాగిరెడ్డిపేట్ 25 గ్రామపంచాయితీలు 14 మంది, రాజంపేట 18 గ్రామ పంచయతీలు 8 మంది, పిట్లం 26 గ్రామపంచాయతీలు 11 మంది క్షేత్ర సహాయకులు పనిచేస్తున్నారు. ఒక్కొక్క మండలంలో క్షేత్ర సహాయకులు కొరత తీవ్రంగా ఉండడంతో అదనంగా బాధ్యతలతో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో అర్హులందరికీ పని కల్పిం చలేకపోతున్నారు. కొత్త పనులు వెతికి తీసి గ్రామీణులందరికీ పని కల్పించాల్సి ఉన్నా.. అందుకు తగ్గ చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

కొత్తగా నియామకాలు చేపట్టాలి

- **సంఘం జిల్లా అధ్యక్షులు కొండయ్య**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్ర సహాయకులను కొత్తగా నియమించాలి. పలుసార్లు జిల్లా అధికారులకు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాం. కొత్త నియమకాలు చేపడితే ఇబ్బందులు ఉండవు.

ఐదుగురి పని ఒక్కరికి

- **అధ్యక్షులు పవన్.**

లింగంపేట మండలంలో ఐదుగురి పని ఒక గ్రామపంచాయతీ క్షేత్ర సహాయకులకు అప్పగించడంతో ఇబ్బందులు పడుతున్నాం. కూలీలకు న్యాయం చేయలేకపోతున్నాము. క్షేత్రస్థాయిలో పని ప్రదేశాలకు వెళ్తున్నాం. సమయం సరిపోవడం లేదు.

నష్టాల్లోంచి లాభాల బాటలో..


- **ఐడిసిఎంఎస్ అధ్యక్షులు సంబారి మోహన్**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నష్టాల్లో ఉన్న సంఘాన్ని లాభాల బాటలో తీసుకొస్తు, చాలా అభివృద్ధి చేశామని, ఇందుకు సహకరించిన ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సహకార సంఘాల చైర్మన్‌లకు ఐడిసిఎంఎస్ అధ్యక్షులు సంబారి మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐడిసిఎంఎస్ చైర్మన్ సంబారి మోహన్ అధ్యక్షతన 55వ మహాజన సభ సమావేశాన్ని ది ఇందూర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా నియమితులైన ఎన్డిసిసిబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డిని పూల బొకేను అందించి సొసైటీ డైరెక్టర్లు స్వాగతం పలికారు. అనంతరం పాలకవర్గం శాలువా కప్పి సన్మానించారు. ఐడిసిఎంఎస్ కార్యాలయంలో శనివారం అర్ధ వార్షిక సమావేశం నిర్వహించారు. అందులో సెప్టెంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2024 వరకు జరిగిన వ్యాపార లావాదేవీలను డైరెక్టర్లు సమావేశంలో వివరించారు. అంతే కాకుండా 2024-25 వార్షిక ఆదాయ, వ్యయ అంచనా బడ్జెట్‌లను, రానున్న రోజుల్లో చేసే కార్యక్రమాలపై సభ్యులు తీర్మానం చేశారు. అనంతరం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి మాట్లాడుతూ (క్రాప్ లోన్) పంట ఋణాలు 1.50 లక్షల నుంచి 3.00 లక్షల వరకు పెంచుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా 1.60 లక్షల పైన పంట రుణాలకి మాత్రం పక్కగా మోర్టగేజ్ చేయాలని అన్నారు. సొసైటీ డైరెక్టర్‌లు మాట్లాడుతూ రైతులకు బీమా సౌకర్యం ఒక లక్ష నుంచి రెండు లక్షలకు పెంచినందుకు ఎన్డీసీసీబీ చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్‌ల సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని, అలాగే అసైన్డ్ భూములకు ఋణం ఇవ్వాలని, ప్రైవేట్ బ్యాంక్‌లకు ధీటుగా ఒక్కో ఎకరానికి యాభై వెయ్యిల చొప్పున ఋణం మంజూరు చేయాలని సభ్యులు కోరారు. అదే విధంగా రైతు రుణమాఫీ త్వరగా చేయాలని కోరారు. ప్రస్తుత సీజన్‌లో ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలులో భాగంగా చినిగిన గోనె సంచులు రాకుండా మంచి సంచుల సరఫరా, లారీల కొరత రాకుండా చూడాలని కోరారు. ఐడిసిఎంఎస్ అధ్యక్షులు సంబారి మోహన్ మాట్లాడుతూ.. సభ్యులు తెలియజేసిన పలు అంశాలను పరిష్కరించుటకు గానూ నూతన ఎన్డీసీసీబీ చైర్మన్ సహకారంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్తామని తెలిపారు. ప్రస్తుతం మన పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న చాలా సమస్యలను పరిష్కరించామని, నష్టాల్లో ఉన్న సంఘాన్ని లాభాల బాటలో తీసుకొస్తు, చాలా అభివృద్ధి చేశామని, ఇందుకు సహకరించిన ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సహకార సంఘాల చైర్మన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అతి త్వరలోనే అన్ని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐడిసిఎంఎస్ వైస్ చైర్మన్ వై.ఇంద్ర సేనారెడ్డి, డైరెక్టర్‌లు పి.సాయన్న, బి.తారాచంద్ నాయక్, ఈ.శ్రీనివాస్‌గౌడ్, నల్లవెల్లి కపిల్‌రెడ్డి, ఎన్.రాజేశ్వర్, మధునాల రాజాగౌడ్, బి.గోపాల్, ఎన్డీసీసీబీ డైరెక్టర్‌లు, ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాల చైర్మన్‌లు, ఐడిసిఎంఎస్ మేనేజర్ కె.నగేష్, సంఘం సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.


పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం

వాహనాల తనిఖీ


తనిఖీ చేస్తున్న పోలీస్‌లు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని దగ్గి స్టేజి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. వాహనాల తనిఖీలో భాగంగా ఎం.పి.ఓ సురెందర్ రెడ్డి మాట్లాడుతూ తనిఖీలో డబ్బులు, మద్యం, బహుమతులు నిబంధనలకు మించి ఉంటే కలెక్టర్‌కు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రాజేష్, ప్రవీణ్, సి.ఐ.యస్.ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్

నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సారిగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ప్రస్తుత ఎమ్మెల్సీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని కలిసి ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి స్వాగతం పలికి, అభినందనలు తెలియజేశారు. పార్టీ ప్రతిష్ఠకు, ఎంపీ గెలుపు కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కలిసిన వారిలో డీసీసీ డెలిగేట్ ఉపాధ్యక్షులు చంద రవి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, రాజ్ వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నర్సరీ పరిశీలన

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో నర్సరీని శనివారం ఎంపీడీవో లింగం నాయక్ పరిశీలించారు. వేసవి సమీపించిన నేపథ్యంలో నర్సరీకి పొద్దున, సాయంత్రం నీరు పట్టాలని, సెక్రటరీ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే ఒడ్డెర కాలనీలో ప్రజలకు మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్ లీకేజ్ కావడం వలన దానికి మరమ్మతులు చేయించినట్టు ఆయన తెలిపారు. మండలంలో ఏ గ్రామంలోనైనా మంచినీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఖచ్చితంగా ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిప్ప సెక్రటరీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


నర్సరీని పరిశీస్తున్న ఎంపీడీవో లింగం నాయక్

ఓట్ల లెక్కింపులో ఆటంకాలుండొద్దు

- **ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీఎంసీ కళాశాలలో ఓట్ల లెక్కింపు చేపట్టనుండగా, ఈ మేరకు కౌంటింగ్ కోసం చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఇతర సహాయ రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లు, వసతులను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు నిశితంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీ.సీ కెమెరాల ఏర్పాటు, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర సదుపాయాలకు సంబంధించి కొనసాగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమెరాల నిఘాలో నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని చోట్ల విద్యుత్ వసతి, ఫ్యాన్లు, లైట్లు పని చేస్తున్నాయా లేదా అన్నది పక్కాగా నిర్ధారణ చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏ.డీ.ఈ రాజశేఖర్‌ను ఆదేశిస్తూ, ప్రత్యామ్నాయంగా జెనరేటర్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా అన్ని స్ట్రాంగ్ రూంలలో ఫైర్ అలారమ్‌లను తప్పనిసరిగా అమర్చాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర్ రెడ్డిని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి, ఆర్డీఓలు రాజాగౌడ్, రమేష్ రాథోడ్, కార్మిక శాఖ అధికారి యోహాన్, విజయేందర్ రెడ్డి, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.


ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

పీ.ఓలు, ఏ.పీ.ఓలకు ప్రయోగాత్మక శిక్షణకై ఈవీఎంల కేటాయింపు..

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ప్రయోగాత్మకంగా శిక్షణ అందించేందుకు వీలుగా కట్టుదిట్టమైన భద్రత నడుమ శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు ఈవీఎంలను కేటాయించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌ల పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల కేటాయింపు జరిగింది. ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ ఆయా సెగ్మెంట్లకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అప్పగించగా, పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా ఈ.సీ సూచనలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ఈవీఎంలను తరలించారు. ఈ ప్రక్రియలో బోధన్ ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



మానాల మోహన్‌రెడ్డికి సన్మానం


మానాలను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డికి రాష్ట్ర సహకార సంఘం యూనియన్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా ఆయనను నిజామాబాద్ రూరల్ మాజీ ఎంపీపీ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు అందుతాయని అతి త్వరలో మిగిలిన హామీలను కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. కచ్చితంగా కష్టపడ్డ వారందరికీ పార్టీ గుర్తిస్తుందని ఆయన తెలుపుతూ వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో కూడా నిజామాబాద్ ఎంపీ స్థానాన్ని గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని ఆయన కోరారు.

రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నాం


మాట్లాడుతున్న సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్

నవతెలంగాణ-బోధన్

సాలూర సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఉత్తమ సేవలు అందిస్తున్నామని సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ అన్నారు. శనివారం సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాజన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తి అయిందని కావున రైతుల సౌకర్యార్థం సన్‌ఫ్లవర్ కొనుగోలు టార్గెట్‌ను పెంచాలన్నారు. అలాగే మొక్కజొన్న, కుసుమ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. సొసైటీ ద్వారా ఎరువుల విక్రయాలు, విత్తనాల విక్రయాలు జరిపి రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం సొసైటీ ద్వారా జరిపిన లావాదేవీలను సీఈఓ బస్వంత్‌రావు సమావేశంలో చదివి వినిపించారు. సమావేశంలో వైస్ చైర్మెన్ సందీప్‌రెడ్డి, డైరెక్టర్లు భూమయ్య, దిగంబర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీడీ సాయాగౌడ్

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని గడ్కోల్, కొండాపూర్, సిరికొండ, పెద్దవాల్గోట్ గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను పిడి సాయ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి సాయగౌడ్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు వడ్లను అమ్మాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సత్యానంద్, డిపిఎం సాయిలు, సీసీలు నర్సింగ్, పుష్ప, శేఖర్, మహిళా సంఘ అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వారి ప్రతిభను కొత్త కొత్త ఇన్నోవేటివ్, ఐడియాస్‌ను ప్రయోగాల రూపంలో శనివారం చూపించారు. ఈ సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని వీక్షించడానికి అనేక మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు వచ్చి వీక్షించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మమ్మద్ మీస్ హాజ్ మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ పాత్ర ఉంటుందని, టెక్నాలజీపై విద్యార్థులకు పట్టు ఉండాలని తెలిపారు. మనిషిని చీకట్లో నుంచి వెలుగులోకి తెచ్చేది సైన్స్ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రదర్శన

500 బోనస్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్

మెండోరా మండలంలోని సావెల్ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం(సొసైటీ) ఛైర్మెన్ మచ్చర్ల రాజరెడ్డి అధ్యక్షతన సొసైటీ కార్యాలయంలో మహాజన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సమావేశంలో ఛైర్మెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన ప్రకారం రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం 500 బోనస్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. అందుకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. సొసైటీ పరిధిలోని రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు కుటుంబాలను ఆదుకోవాలని రైతులకు నూతన రుణాలు మంజూరు చేయాలని కోరారు. శిథిలావస్థకు చేరిన సొసైటీ భవనాన్ని తొలగించి నూతన సొసైటీ భవనము నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. అనంతరం సొసైటీ సెక్రటరీ అరుణ్ గౌడ్ ఆరు నెలల జమ ఖర్చుల వివరాలు సమావేశం సముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ మచ్చర్ల రాజ రెడ్డి, వైస్ చైర్మన్ నోముల శ్రీనివాస్, సెక్రటరీ అరుణ్ గౌడ్, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజరెడ్డి

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోపాల్ ఎంపీడీఓ కార్యాలయ ఇన్చార్జికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీల్లో వేలాదిమంది మల్టీపర్పస్ కార్మికులకు సుమారు 5, 6 నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అతి తక్కువ వేతనాలతో పస్తులు ఉంటూ, పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రెగ్యులర్గా రాకపోవడంతో ఇంటి అద్దెలు, కిరాణా సరుకులు, పిల్లలకు చదువులు, వైద్యం విషయంలో కూడా అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామపంచాయతీలో డబ్బులు లేవని, స్పెషల్ ఆఫీసర్ సంతకాలు కాలేదని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వట్లేదని ఇలా అనేక రకాల సాకులతో కార్మికుల కడుపులు కాల్చడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక నిధి, బడ్జెట్ కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నెలలుగా పెండింగులో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ సాయగౌడ్, జీపీ కార్మికులు జి.శేఖర్, టి.లక్ష్మణ్, జి.గంగాధర్, జి.లక్ష్మణ్, రాములు తోకల రాజు, విటల్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న ఐఎఫ్టీయూ నాయకులు

మహేశ్వర మహా పిరమిడ్ ఛైర్మన్‌గా విజయభాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పిఎస్ఎస్ఎమ్ జిల్లా కమిటీని హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ మహేశ్వర మహాపిరమిడ్ చైర్మన్ శ్రీ కె విజయభాస్కర్‌రెడ్డిని నియమించినట్టు జిల్లా కమిటీ అధ్యక్షులు సాయి కృష్ణరెడ్డి శనివారం తెలిపారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా బి.సాయి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా మామిడి లక్ష్మణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అమరవాజి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా రాజశేఖర్, కోశాధికారిగా సుఖాల లక్ష్మణ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్, ముఖ్య సలహాదారులుగా బొడ్డు దయానంద్, గౌరవ సభ్యులుగా లక్ష్మిరెడ్డి, యం.సాయినాథ్, 9మంది సభ్యులతో జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్టు కమిటీ నిర్వహణ సభ్యులు తెలిపారు.


ఎన్నికైన చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి

ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా



నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని పాత పోతంగల్ గ్రామంలో 20 ముస్లిం నిరుపేద కుటుంబాలకు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎంఎ హకీమ్, మాజీ జెడ్పిటిసి పుప్పల శంకర్, మాజీ ఎంపీపీ గంధపు పవన్ చేతుల మీదుగా శనివారం 13 రకాల వంట సామగ్రి కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పుప్పల శంకర్ మాట్లాడుతూ పోతంగల్ గ్రామంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ పురస్కరించుకొని రంజాన్ తోఫాను అందజేయడం చాలా గర్వకారణమని తెలిపారు. ఒక కిట్‌లో 13 రకాల వంట సామాగ్రికు రూ.1250 ఖర్చయిందన్నారు. నిరుపేద ప్రజలకు ఎంఎ హకీమ్ గతంలో జల్లపల్లి ఫారం గ్రామంలో పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ఆర్థిక సహాయం, గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా హకీమ్ మాట్లాడుతూ పుట్టిన గ్రామానికి ఏదో సేవ చేద్దామని ఉద్దేశంతో మొదలు పెట్టిన కార్యక్రమాన్ని పక్క గ్రామంలో ఉన్న నిరుపేద ముస్లింలకు చేయడం సంతోషంగా ఉందన్నారు.

బైక్ పై వచ్చి గొలుసు చోరీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాలుగో పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రయాణికురాలు ఆటోలో వెళ్తున్న సమయంలో తన మెడలో నుంచి బైక్‌పై వచ్చిన దుండగులు బంగారు గొలుసు తెంపుకెళ్లారు. ఈ ఘటన శుక్రవారం సాయంత్రం తర్వాత చోటుచేసుకుంది. నిజామాబాద్ నగరంలోని వినాయక్‌నగర్‌లోని రుక్మిణీ ఛాంబర్ వద్ద జరిగింది. మోపాల్ మండలం కులాస్‌పూర్‌కు చెందిన మహిళ ఆటోలో నిజామాబాద్‌కు వస్తుంది. ఈ నేపథ్యంలో వినాయక్‌నగర్‌లోని రాజీవ్ విగ్రహం వద్ద కొంత మంది ప్రయాణికులను దించేందుకు ఆటోను నిలిపారు. అక్కడే ఆటోలో ఉన్నా కులాస్‌పూర్‌కు చెందిన మహిళ మెడలోని రెండు తులాల బంగారు గొలుసును తెంపుకొని బైక్‌పై పరారీ అయ్యారు. ఈ మేరకు బాధితురాలు నాల్గవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్‌లను సైతం అప్పటికప్పుడు అధికారుల ఆదేశాల మేరకు చూసి దొంగతనానికి పాల్పడ్డ నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నాలను చేస్తున్నారు. అయినప్పటికీ ప్రస్తుతం దుండగులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకోవడంతో పోలీసులు విచారణ ముమ్మరం చేపట్టి దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

83వ మహజన సభ


మాట్లాడుతున్న ఇంఛార్జి చైర్మన్ బుర్రోల్ల అశోక్

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకారం సంఘం 83వ మహాజన సభను శనివారం ఇంఛార్జి చైర్మన్ బుర్రోల్ల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సొసైటీ కార్యదర్శి సంతోష్ సంవత్సర లెక్కలను సభ్యులకు, డైరెక్టర్లకు చదివి వినిపించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ జిల్లాలోనే అతి పెద్ద సొసైటీ మాక్లూర్ సొసైటీ అని, ఈ సొసైటీలు పత్రికల్లో అనేక కథనాలు వస్తున్నాయని, దీనిపై ఆడిట్ చేసి డబ్బులను రికవరీ చేయాలని కోరారు. అనంతరం సొసైటీ ఇంఛార్జి చైర్మన్ బుర్రోల్ల అశోక్ మాట్లాడుతూ తను చైర్మన్‌గా కొత్తగా వచ్చానని, ఆడిట్ చేసి దోషులను గుర్తించి రికవరీ చేయిస్తామని సభ్యులకు తెలిపారు. సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్లు, ఎంపిటిసి వెంకటేశ్వర్‌రావు, మాజీ చైర్మన్‌లు లింగారావు, దేగ పోశెట్టి, ఎస్ఎంసి చైర్మన్ దాతద్రి, కాంగ్రెస్ పంచాయితీ సంఘటన అధ్యక్షులు గంగాధర్ గౌడ్, సభ్యులు పాల్గొన్నారు

శ్రీ చైతన్య విద్యార్థినికి నటరాజ నంది శివ కళ పురస్కార్ అవార్డు


అవార్డు అందుకుంటున్న చిన్నారి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న పి.చైత్రిక నటరాజ నంది శివ కళా పురస్కార అవార్డ్‌కి ఎంపిక అయ్యిందని పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు నందిపాటి శనివారం తెలిపారు. కీర్తి ఆర్ట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో శివరాత్రి పండుగ జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని హైదరబాద్‌లోని సరస్వతీ కళా పరిషత్ హాల్ అబిడ్స్‌లో నిర్వహించిన క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శ్రీ చైతన్య విద్యార్థికి పి. చైత్రికకు ఈ అవార్డ్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ముత్తు, ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రసన్న చైత్రికను, చైత్రిక తల్లిదండ్రులను అభినందించారు.

వధువు వివాహానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిరుపేద వధువు వివాహానికి ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా అధ్యక్షులు మహిపాల్ ఏడు తులాల పట్టగొలుసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం గ్రామంలో గ్రామానికి చెందిన రాజవ్వ మల్లయ్య దంపతుల ఏకైక పుత్రిక రేఖ వివాహానికి తన వంతుగా ఆర్థిక సహాయం చేసినట్టు తెలిపారు. అలాగే హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ కళాశాల ఉపాధ్యాయుల సహకారంతో 16,216 రూపాయలు కట్న కానుకల రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మాల్‌తుమ్మెద సొసైటీ పరిధిలో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలు శనివారం ప్రారంభించినట్లు సీఈవో పవన్ తెలిపారు. మండలంలోని వదలపర్తి, వాడి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతులు ఎవరు కూడా దళారులను ఆశ్రయించవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ సిబ్బంది రైతులు ఉన్నారు.



కొనుగోలు కేందాన్ని ప్రారంభిస్తున్న పలువురు

పట్టణంలో ఇక అవినీతి రహిత పాలన

- **ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

నవతెలంగాణ-కామారెడ్డి

పదవిని దుర్వినియోగం చేస్తూ అనేక అవినీతి అక్రమాలు చేశారని, చాలా సార్లు ప్రతిపక్ష పార్టీలు ఫిర్యాదు చేశాయని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత పార్టీ కౌన్సిలర్లు సైతం వీరి ఆగడాలపై వారి ఆదిష్టానికి ఫిర్యాదు చేశారని, ఒక దశలో చైర్‌పర్సన్‌ను మార్చాల్సిందేనని పట్టుబట్టారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇకపై కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తుందని, భూకబ్జాలు, ఇంటి పర్మిషన్లకు లంచాలు లేకుండా అందరికీ ఒకేలా పాలన అందిస్తుందని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఛీ కొట్టారని, అవినీతితో నిండిపోయి బిఆర్ఎస్ పార్టీ కంపు కొడుతుందన్నారు. కామారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమై కామారెడ్డి అభివృద్ధికి 50 కోట్ల విడుదల చేయాలని కోరారని, దీనితో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనావృష్టి వల్ల ఆరుసార్లు పంట నష్టపోతే ఒక్కసారి కూడా పంట నష్టపరిహారం అందించలేదని, కనీసం వారిని పరామర్శించిన పాపాన పోలేదన్నారు. కెసిఆర్ వేల కోట్ల అవినీతితో మేడిగడ్డ కృంగిపోయిందని, రైతులు వేసిన పంటలకు నీరు అందుతాయి అనుకున్న రైతుల ఆశలు సన్నగిల్లాయన్నారు. లిక్కర్ కుంభకోణంలో కూతురు కవిత జైలుకెళ్ళిందని, భూ కబ్జాలతో సంతోష్‌రావు, కన్నారావు, ఫోన్‌ట్యాపింగ్ కేసులో కేటీఆర్ జైలుకుపోయే రోజులు దగ్గరపడ్డాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇక మీరు వెళ్లాల్సింది ప్రజల వద్దకు కాదనీ జైలుకేనని బిఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. ఈమధ్య కురిసిన అకాల వర్షాలు, వడగండ్లకు పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పినమని, రైతులు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని, తాము అండగా నిలబడతామని హామీనిచ్చినట్టు తెలిపారు. రాష్ట్రం మొత్తంలో నష్టం జరిగిన నివేదిక అందిందని, త్వరలో రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించింది, రైతుల పంట బీమా రుసుము కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చిన ఆరు పథకాలను అమలు చేస్తుందని, అందులో భాగంగా ఐదు పథకాలు ఇప్పటికే అమలు చేసిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనీ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



చేతులతో హస్తం గుర్తును చూపుతున్న షబ్బీర్‌అలీ తదితరులు

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు



నాగిరెడ్డిపేట్: పరీక్ష రాసి భయటకు వస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుంచి 30 తారీకు వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రంలో ప్రశాంతముగా ముగిశాయి. 2023 - 24 సంవత్సరానికి గాను మండలంలో 539 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు సిద్ధం కాగా విద్యాధికారులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. విద్యార్థుల పరీక్షలలో ఎలాంటి సంఘటనలు లేకుండా సిబ్బంది ప్రశాంత వాతావరణంలో పరీక్షలను నిర్వహించారు.

నాగిరెడ్డిపేట్ : 18వ తేదీన ప్రారంభమైన పది పరీక్షలు నేటితో ముగిశాయి. నాగిరెడ్డిపేట మండలంలో రెండు కేంద్రాలలో పది పరీక్షలు నిర్వహించారు. జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 220 విద్యార్థులకు గాను 220 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 179 విద్యార్థులకు గాను ఒక్క 178 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్టు ఎం ఈ వో వెంకటేశం తెలిపారు. మండల వ్యాప్తంగా 399 విద్యార్థులకు గాను 398 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు.

టోల్ బూత్‌ను ఢీకొన్న లారీ



ధ్వంసమైన టోల్ బూత్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద టోల్ బూతును నాగపూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ శనివారం తెల్లవారుజామున ఢీకొంది. దీంతో బూతులో విధులు నిర్వహిస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది బాబుకు గాయాలయ్యాయి. మరో బూతులు ఉన్న వ్యక్తి బాల్‌రెడ్డికి ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిద్రమత్తు కారణంగానే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. లారీ ఢీకొనడంతో టోల్ బూతులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గతంలో కూడా టోల్ బూతులను లారీ ఢీకొన్న ఘటనలు చాలా జరిగాయి. దీంతో పనిచేస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది భయపడుతూ విధులు నిర్వహించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

ఎన్నికల హామీలను త్వరగా నెరవేర్చాలి

- **గత ప్రభుత్వం వలే అంకెలగారడీలు చేయొద్దు**
- **ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాలవత్ జబ్బర్ నాయక్**

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా నెరవేర్చాలని గత ప్రభుత్వం వలే అంకెలగారడీలు చేయొద్దని ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాలవత్ జబ్బర్ నాయక్ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎంసిపిఐయు జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మాలవత్ జబ్బర్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసి ప్రజల ఆశలను నెరవేర్చాలని అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని, అంతేతప్ప గత ప్రభుత్వం మాదిరిగానే అంకెల గారడీలు చేయవద్దని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండు లక్షల 75 వేల 891 కోట్ల రూపాయల ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదనపై కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేసే విధంగా బడ్జెట్ కేటాయించినందుకు సంతోషించదగ్గ విషయమే అయినప్పటికీ ఆచరణ త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కుంటి సాకులతో లబ్ధిదారులను అనర్హులుగా చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఇచ్చినట్లుగా అమలు చేయాలన్నారు. రాష్ట్రానికి తలమానికమైన వ్యవసాయ రంగానికి 19 వేల కోట్ల రూపాయలే కాకుండా కనీసం బడ్జెట్లో 20 శాతం నిధులను కేటాయించాల్సిందన్నారు. అలాగే అభివృద్ధిలో వెనుకబడిన దళిత, గిరిజన, బీసీ, మైనారిటీలను ముందుకు నడిపించేందుకు ఎలాంటి చర్యలు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే నిరుద్యోగులకు భృతి కల్పించేందుకు మౌలిక సదుపాయాల కల్పన కోసం రైతుల పంటల ధరల నియంత్రణ కోసం బడ్జెట్ కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. ఏది ఏమైనా బడ్జెట్ ఆచరణలో అమలు అయ్యే విధంగా పేదలకు న్యాయం జరిగే విధంగా ఆశలు నెరవేరే విధంగా ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మైపాల్, సుజాత, సదానందం, ఫయాజ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాలవత్ జబ్బర్ నాయక్

ఇన్చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఎంపీఓ



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు మండలం ఇంచార్జ్ ఎంపీడీవోగా ఎంపీఓ ప్రవీణ్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్‌రెడ్డి, ఎంపీటీసీ సాయిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో సత్కరించారు. అనంతరం ఇన్చార్జ్ ఎంపీడీవో మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అంతకుముందు విధులు నిర్వహించిన ఎంపీడీవో సంతోష్ రెడ్డి ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా రాపర్తి సాయిలు ఎన్నిక



నవతెలంగాణ-లింగంపేట్

ఎంఆర్పిఎస్ మండలా ధ్యక్షులుగా ఒంటరి పల్లి గ్రామానికి చెందిన రాపర్తి సాయిలును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. లింగంపల్లి మండల కేంద్రంలో మాదిగ రాజకీయ పోరాటం సమితి మండల కమిటీని ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న తెలిపారు. అధ్యక్షుడుగా రాపర్తి సాయిలు, ఉపాధ్యక్షులుగా నీరుడు సాయిలు, సహయ కార్యదర్శిగా కర్రల సాయిలు, ప్రచార కార్యదర్శి సిహెచ్ ఆనంద్, కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య, భీమయ్య, పరువయ్య, లింగం, అల్లూరి దుర్గయ్యతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ పోచారం గ్రామ కమిటీ ఏర్పాటు



ఎన్నికైన పోచారం గ్రామ కమిటీ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు శనివారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వేముల కిరణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా నియమించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వేముల కిరణ్‌ను నియమించడం పట్ల కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాగిరెడ్డిపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, జనరల్ సెక్రెటరీ దివిటీ కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

14 రోజుల చిన్నారికి 'బి నెగిటివ్ ప్లేట్ లెట్స్' అందజేత

- **ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో 15 రోజుల చిన్నారికి అత్యవసరంగా బి నెగిటివ్ ప్లేట్ లెట్స్ అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతగానో ప్రయత్నించినప్పటికీ వారికి కావలసిన బి నెగిటివ్ రక్తదాత దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న దేవునిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మానవతా దృక్పథంతో స్పందించి చిన్నారి ప్రాణాలను కాపాడటం కోసం ప్లేట్‌లెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నెగిటివ్ గ్రూపులకు సంబంధించిన రక్తం దొరకడమే చాలా కష్టమని, అలాంటిది ప్లేట్‌లెట్స్ ఇవ్వడానికి ముందుకు రావడం చాలా అభినందనీయమన్నారు. పదివేల మందిలో 100 మందికి మాత్రమే ప్లేట్ లెట్స్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రక్తదాత వెంకటేష్‌కు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెబిఎస్ రక్తనిధి కేంద్రం టెక్నీషియన్లు జీవన్, సంపత్, వెంకటేశ్ తదిరులు పాల్గొన్నారు.



ప్లేట్ లెట్స్ ఇస్తున్న వెంకటేష్

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **జిపి ప్రత్యేక అధికారి డాక్టర్ బండివార్ విజయ్**

నవతెలంగాణ-మద్నూర్

ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ జిపి ప్రత్యేక అధికారి డాక్టర్ బండి వార్ విజయ్ అన్నారు. మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. జిపి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి ఎస్ఆర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి బాన్సువాడ వైద్యులు జనరల్‌గా అన్ని రకాల చికిత్సలు అందించనున్నారని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఉపయోగించుకోవాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE FAMILY COURT AT NIZAMABAD
G.W.O.P. No. 03 / 2024

BETWEEN:-
Kammari Aruna and another
... Petitioners

AND

Veera bomma Sekhar & Whom so ever it may concern
.... Respondents

The General public is hereby informed that petitioners i.e 1) Kammari Aruna 2).Kum. Kammari Kirthika filed case against Veera bomma Sekhar & Whom so ever it may concern vide G.W.O.P.No 03 /2024 on the file of the Hon'ble Family court judge at Nizamabad. Petitioner No. 2 is daughter of petitioner No.1 and The Petitioners No.1 and 2 are the only legal heirs of the deceased Late Kammari Naveen Kumar. The petitioner no.1 & 2 are declared as the sole successor of deceased Late Kammari Naveen Kumar. There are no legal heirs to the deceased except the petitioners.the petitioner no,2 is minor on behalf of petitioner No.1 execute any deeds on behalf of petitioner No.2 If Any person has any interest or objection to the declaration of the sole successor of deceased Kammari Naveen can appear before the Hon'ble Family Court judge at Nizamabad on **02.04.2024 at 10.30 A.M** either by the person or through his/her advocate, to show cause against the application, failing which they said the application would be heard by the hon'ble court and determinate exparte.

// BY ORDER OF THE COURT //
CH. SAILU, M.A, LL.B
ADVOCATE & NOTARY,
Nizamabad,
Cell no. 9848308845, 8247360796.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT AT NIZAMABAD
S.O.P. No. 05 of 2024

Between:-
Chennuru Kavitha @ Katipally Rekha and anothers
...Petitioners

And

1. The Asst. commissioner of proident fund, Nizamabad.
2. Whom so ever concern

...Respondents

The General public is hereby informed that petitioners i.e 1) Chennuru Kavitha @ Katipally Rekha 2).Chennuru @ Pasula Kalyani filed case against The Asst. commissioner of provident fund, Nizamabad vide S.O.P.No 5/2024 on the file of the Hon'ble senior civil judge court at Nizamabad. Petitioner No. 1 & 2 are real sisters and The Petitioners No.1 and 2 are the only daughters of the deceased Late Chennru Narayana Reddy and Late Chennru Chandra. The petitioner no.1 & 2 are declared as the sole successor of deceased Late Chennru Chandra. There are no legal heirs to the deceased except the petitioners.If Any person has any interest or objection to the declaration of the sole successor of deceased Chennru Chandra can appear before the Hon'ble senior civil judge court at Nizamabad on **01.04.2024 at 10.30 A.M** either by the person or through his/her advocate, to show cause against the application, failing which they said the application would be heard by the hon'ble court and determinate exparte.

// BY ORDER OF THE COURT //
CH.SAILU, M.A, LL.B
ADVOCATE & NOTARY,
Nizamabad,
Cell No. 9848308845, 8247360796.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించాలి

నవతెలంగాణ-కామారెడ్డిడెస్క్



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి ఆర్డిఓ రంగనాథ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది పేరు, ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగు వివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారం ఏ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ 85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవ లేని సీనియర్ సిటిజెన్లకు, నడవ లేని దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లుకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని చెప్పారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని తెలిపారు. ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించాలని సూచించారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ, మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటి వద్ద పోలింగ్కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జ్యోతి, అధికారులు అనిల్ కుమార్, ఉమలత, సరళ, ఇందిరా ప్రియదర్శిని, నరేందర్, రాజకుమార్ పాల్గొన్నారు.